క్లుప్తంగా

రూ. 1.98 లక్షల ఆర్థిక సాయం



సాయాన్ని అందజేస్తున్న గల్ఫ్ కార్మికులు, గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామానికి చెందిన డీకే అప్పారావు రైలు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబానికి గ్రామస్తులు, గల్ఫ్ కార్మికులు అండగా నిలిచారు. 1,98,450 రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని భార్య సంధ్య, ఇద్దరు చిన్నారులకు మంగళవారం అందజేశారు.

శక్తియాప్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఎస్సై లోవరాజు

సోంపేట: మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సోంపేట ఎస్సై వి.లోవరాజు అన్నారు. సోంపేట పట్టణంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు శక్తి యాప్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

నందిగాం: వరి పంట సాగులో సకాలంలో కలుపు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి పి.శ్రీకాంత్ వర్మ అన్నారు. సైలాడలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సాగుహక్కు పత్రాలు, ఎరువులు, కలుపు యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ బీమా, అన్నదాత సుఖీభవ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో శివరాంపురం సర్పంచ్ సబ్బి జానకీరాం, వీఏఏ జె.సమీర పాల్గొన్నారు.

మృతునికి కుటుంబానికి అండగా..



డిపాజిట్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: పలాస మండలం తర్లకోట పంచాయతీ కైజోల గ్రామానికి చెందిన బుడత దామోదర్ మార్చి 21న పోలెండ్‌లో పని చేస్తూ మృతి చెందాడు. స్పందించిన పోలెండ్ శ్రీకాకుళం తెలుగు సంఘం సభ్యులు రూ.1.30 లక్షలు సేకరించారు. ఈ మొత్తాన్ని మృతుడు ఇద్దరు పిల్లలు నితిన్, నిఖిల్ పేరున చేరో రూ.65 వేలు చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేశారు. సంబంధిత పత్రాలను మృతుడు దామోదర్ కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. పోలెండ్ శ్రీకాకుళం తెలుగు సంఘం సభ్యులు మదనాల జేజేరావు, బోర వసంతరెడ్డి, జనపాన సతీష్ పాల్గొన్నారు.

సిఫారసు మేరకే రసాయన ఎరువులు వాడాలి



వరి నారుమడిని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సోంపేట: ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే పంటలకు మట్టినమూనాల ప్రకారం సూచించిన మేరకే రసాయన ఎరువులు వాడాలని సోంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు టి.భవానీ శంకరరావు అన్నారు. పాత్రకొండ, కర్తలిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రైతులతో కలిసి క్షేత్ర పరిశీలన చేసి రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఖరీఫ్‌లో వరి పంటకు ఎకరానికి 160 రూపాయలు పంటల బీమా చెల్లించాలన్నారు. వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, సర్పంచ్‌లు బేసి ఖగేశ్వరరావు, పొందూరు గున్నయ్య పాల్గొన్నారు.

సారా కలిగి ఉన్న ముగ్గురిపై కేసు నమోదు

కంచిలి: సోంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జి.వి.రమణ ఆధ్వర్యంలో కంచిలి మండలంలో నాటుసారా రవాణా, అమ్మకాలపై మంగళవారం విస్తృతంగా దాడులు చేశారు. కుమ్మరిపేటలో సాహుకారి కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసి.. 80 సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. అతనికి సారా సరఫరా చేసిన బొనమాళి గ్రామానికి చెందిన జ్యోతియ లక్ష్మీపై కూడా కేసు నమోదు చేశారు. అలాగే పలాస టాస్క్ ఫోర్స్ సిబ్బంది జలంత్రకోట గ్రామశివార్లలో దాడులు నిర్వహించారు. రత్నాల బైలోడు అనే వ్యక్తి నుంచి 200 సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారు. దాడుల్లో పలాస టాస్క్‌ఫోర్స్ సీఐ మధుకుమార్, సిబ్బంది భానుప్రసాద్, మార్కారావు, ఉమాపతి పాల్గొన్నారు.

ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలనకు పునాది వేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందని ఎంఎల్‌సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ఇచ్ఛాపురం పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ఆవరణలో కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, పాతిర్ల రాజశేఖర్, పిలక సంతు, కడియాల ప్రకాష్, నర్తు నర్తు ప్రేమ్‌కుమార్, కారింగి మోహన్‌రావు పాల్గొన్నారు..

సోంపేట: సోంపేటలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరావు, సర్పంచ్‌లు తడక జోగారావు, బి.ఖగేశ్వరరావు, ఎంపీటీసీలు పాడుగు కామేష్, మద్దు ఈశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ జక్కం రమేష్ పాల్గొన్నారు. కొర్లాం, మామిడిపల్లి, పాలవలస, తాళభద్ర, కర్తలిపాలెం గ్రామాల్లో కూడా వైఎస్సార్ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు నిర్వహించారు.

నందిగాం: నందిగాంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి యర్ర చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కురమాన బాలక్రిష్ణారావు, పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, నాయకులు జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు, చిన్ని జోగారావు పాల్గొన్నారు. మర్లపాడులో సర్పంచ్ దట్టి తనూజ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు.

మందస: మందస మండలంలోని పలు గ్రామాల్లో రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు జరిగాయి. ఎంపీపీ డొక్కరి దానయ్య, వంగపండు ఉషా, బత్తిన లక్ష్మణరావు, దల్లి జానకీరావు, అగ్గున సూర్యరావు, సిందిరి జగన్, చింతాడ గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి, ఈదుపురం గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈదుపురం గ్రామంలో వైఎస్సార్ పేరున యువకులకు క్రికెట్ కిట్లు అందించడంతో పాటు గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు నర్తు ప్రేమ్‌కుమార్, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాశేఖరరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

> మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండె చప్పుడని వక్తలు అన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనకు పునాది వేశారని కొనియాడారు. వైఎస్సార్ జయంతిని మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. సేవా కార్యక్రమాలు చేపట్టారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ముఖ్యమంత్రిగా ఆయన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు.

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి, నౌపడ, ఆర్.హెచ్.పురం, బోరుభద్ర తదితర గ్రామాల్లో ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పిలక రవికుమార్‌రెడ్డి, సుగ్గు రామిరెడ్డి, నక్క భీమారావు, పి.మేనకేతన్‌రెడ్డి పాల్గొన్నారు.



నందిగాం: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పేరాడ తిలక్



కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ రోడ్డు రామాలయంలో వస్త్రదానం చేస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

టెక్కలి: పేదల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యులు దువ్వాడ వాణి, పాల వసంతరెడ్డి, దుబ్బ వెంకట్రావు, ఎంపీపీలు అట్ల సరోజనమ్మ, ఎన్.శ్రీరామ్మూర్తి, పార్టీ మండల కన్వీనర్లు హెచ్.వెంకటేశ్వరరావు, ఎస్.హేమసుందర్‌రాజు, టి.ఫాల్గుణరావు, కె.బాలకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కంచిలిలో రైల్వేస్టేషన్ కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, నాయకులు కొల్లి ఈశ్వరరావు, కొత్తకోట శేఖర్, లడ్డుకేశవపాత్రో పాల్గొన్నారు. కేసరపడలో నాయకులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మండల పార్టీ నేత ఇప్పిలి క్రిష్ణారావు, స్థానిక నేతలు కప్పల యుగంధర్, రంగాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు తిర్రి రాజారావు, నాయకులు, సర్పంచ్‌లు దువ్వాడ మధుకేశ్వరరావు, తమ్మినాన శాంతారావు, లండ రామలింగం, గూడ ఈశ్వరరావు, డొంక విద్యాసాగర్ పాల్గొన్నారు.

కవిటి: కవిటి, కొత్తపుట్టుగ గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, నాయకులు కె.ప్రకాష్, పి.నేతాజీ, వై.అశోక్, కె.గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

కాశీబుగ్గ: రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ సంత మైదానంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు అనాథలకు అన్నదానం చేసి దుస్తులను పంచి పెట్టారు. అలాగే పలాసలోని కిడ్నీ రిసెర్చ్ సెంటర్లోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఘన నివాళులర్పించారు. పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో రామాలయం, పలాస హనుమాన్ మందిరాల వద్ద పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన వస్త్రాలు పంపిణీ, అన్నసమారాధన కార్యక్రమంలో అప్పలరాజు పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: కాశీబుగ్గ బస్టాండ్ ఎదురుగా మార్కెట్ ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. సీనియర్ నాయకులు దువ్వాడ శ్రీధర్, బల్ల గిరిబాబు, జుత్తు నీలకంఠం పాల్గొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.



కాశీబుగ్గ: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీధర్, గిరిబాబు



కోటబొమ్మాళిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఇచ్ఛాపురం: స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్



సోంపేట: వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



మందస: భేతాలపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



టెక్కలి రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ వాణి తదితరులు



కంచిలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కవిటిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సంతబొమ్మాళి: నౌపడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి

‘ప్రజల్లోకి బాబు మోసాలు’

ఇచ్ఛాపురం: ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. పట్టణంలోని స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ‘బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ’ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు చంద్రబాబు చేస్తున్న మోసాలపై ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించి వారికి నిజాలను తెలియజేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి సంబంధించి క్యూఆర్ కోడ్ పోస్టర్లను విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఐదు వారాలపాటు ప్రజల్లోకి వెళ్లి వివరించనున్నట్టు పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్లు భారతి దివ్య, లాబాల స్వర్ణమణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, కడియాల ప్రకాష్, నర్తు శివాజి, నర్తు ప్రేమ్, ప్రత్తి అన్వేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కన్వీనర్లు, అనుబంధ విభాగాల పాల్గొన్నారు.



బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పంటల బీమాను సద్వినియోగం చేసుకోండి

కంచిలి: పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.సురేష్ సూచించారు. కత్తివరం, మకరాంపురం, చంద్రుపుట్టుగ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పంట రుణం పొందిన రైతులందరూ ఆగస్టు 15వ తేదీలోగా పంటల బీమా చేయించుకోవాలని, అలాగే ఎకరా వరికి 160 రూపాయలు ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు కంది విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామ ఉద్యానశాఖ సహాయకుడు గంగరాజు, శాంతమ్మ పాల్గొన్నారు.



చంద్రుపుట్టుగలో కంది విత్తనాలను అందజేస్తున్న దృశ్యం

అప్రకటిత విద్యుత్ కోతతో ఇబ్బందులు

కాశీబుగ్గ: స్థానిక పారిశ్రామికవాడలో ఇటీవల కరెంట్ సరఫరాలో తరుచుగా తీవ్ర అంతరాయం కలుగుతుండడంతో జీడీ పప్పు ఉత్పత్తిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పారిశ్రామిక వేత్తలు వాపోయారు. ఇదే విషయాన్ని స్థానిక విద్యుత్ శాఖ ఈఈ గుల్ల యజ్ఞేశ్వరరావు దృష్టికి మంగళవారం తీసుకెళ్లారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని పరిష్కరించకపోతే ఉత్పత్తులను నిలిపివేయాల్సి వస్తుందని.. ఫలితంగా తమతో పాటు వేలాది కార్మికులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఈఈకి స్పష్టం చేశారు. దీనిపై ఈఈ సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొంటామని తమకు హామీ ఇచ్చారని పారిశ్రామిక వేత్తలు తెలిపారు. ఈఈని కలిసిన వారిలో పారిశ్రామికవాడ అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు, కార్యదర్శి తూముల శ్రీనివాసరావు, కోశాధికారి కొంచాడ వినయ్, ఉపాధ్యక్షులు తాళాసు శ్రీనివాసరావు, సభ్యులు జామి రామ, శాసనపురి పాండురంగారావు, బోయిన వెంకటరావు, సాన రాజు, తంగుడు వెంకటరమణ పాల్గొన్నారు.



ఈఈ యజ్ఞేశ్వరావుకి వినతిపత్రం అందజేస్తున్న జీడి పారిశ్రామికవేత్తలు

సక్రమంగా జీతాలు చెల్లించాలి

కవిటి: ఇటీవల జరిగిన బదిలీల్లో కొత్తగా పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీప్రకాష్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సాధారణ బదిలీలు చేపట్టిన నేపథ్యంలో కొత్తగా జాయిన్ అయిన పాఠశాలల్లో సదరు ఉపాధ్యాయులు జీతాలు పొందలేని దయనీయ స్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీలు జరిగిన నేపథ్యంలో కొత్త పాఠశాలల్లో చేరిన ఉద్యోగులకు పొజిషన్ ఐడీ క్రియేషన్, సీఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో సర్దుబాటు ప్రక్రియలో తాత్సారం కారణంగా ఉద్యోగులకు జూన్ నెల జీతాల చెల్లింపులకు గుదిబండగా మారిందన్నారు. ప్రభుత్వానికి యోగా డే నిర్వహణ, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌పై ఉన్న శ్రద్ధ ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు, బకాయిల మంజూరుపై లేకపోవడం బాధాకరమన్నారు.

అసిరిపోలమాంబకు చల్లదనోత్సవం

సోంపేట: జింకిభద్ర గ్రామదేవత అసిరిపోలమాంబకు చల్లదనోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మేళతాళాలు, కాళీవేషధారణ, పగటి వేషాలతో తిరువీధు ఉత్సాహంగా జరిగింది. ఎంపీపీ నిమ్మన దాస్ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు జరగనుంది. ఈ విషయాన్ని పలాసలోని పార్టీ కార్యాలయం నుంచి మంగళవారం ఓ ప్రకటన విడుదలైంది. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నేతృత్వంలో జరగనున్న సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జి తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం పార్లమెంటరీ పరిశీలకులు కంభా రవిబాబు హాజరుకానున్న సమావేశానికి పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

మందస/ఇచ్ఛాపురం రూరల్/కాశీబుగ్గ: మందస మండలం హరిపురం, ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరు, కాశీబుగ్గ పట్టణాల్లో పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో ఉన్న దుకాణాల్లో తనిఖీ చేసి మత్తుపదార్థాల విక్రయాలపై ఆరాతీశారు. హరిపురంలో ఎస్సై, ఎం.తోటూరులో ఇచ్ఛాపురం రూరల్ ఎస్సై ఇ.శ్రీనివాస్, కాశీబుగ్గలో సీఐ సూర్యనారాయణలు తమ సిబ్బందితో సోదాలు చేపట్టారు.

అన్నదాత సుఖీభవకు అర్హులం కాదా?

- వ్యవసాయ అధికారులను నిలదీసిన రైతులు

ఇచ్ఛాపురం రూరల్: తరతరాల నుంచి భూమిని నమ్ముకొని బతుకుతున్న తమకు ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవకు అర్హులం కాదా అంటూ రైతులు అధికారులను నిలదీశారు. బూర్జపాడు పంచాయతీలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకం ఒక్కటి కూడా తమకు దక్కడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో 600 మంది రైతులు ఉండగా కేవలం 140 మందికి మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని మిగతా 460 మందికి అడంగల్ లేనందున పథకాలు వర్తించడం లేదని వ్యవసాయ శాఖ ఏడీ భవానీశంకర్, వ్యవసాయాధికారి పి.పి.వి.వి.అజేయ్‌కుమార్ వివరించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



వ్యవసాయ అధికారులను నిలదీస్తున్న రైతులు

కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

టెక్కలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని సీఐటీయూ నాయకులు నినాదాలు చేశారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టెక్కలి ట్యాక్సీ స్టాండ్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, టెక్కలిలో శాశ్వత ట్యాక్సీ స్టాండ్‌కు స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మోటారు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి.సోమయ్య, ప్రతినిధులు బి.కేశవ, శోభన్, తవిటయ్య, ఎన్.సోమేష్, భాస్కరరావు, కోదండ, గణేష్ పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శనలో సీఐటీయూ నాయకులు